ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 1, అక్టోబర్ 2024 పేజీలు : 10



# ధాన్యం సేకరణ పకడ్బందీగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**ధాన్యం సేకరణ పకడ్బందీగా ఉండాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** వానాకాలపు పంట కొనుగోలుపై సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, సహకార శాఖ, డిఆర్డీఏ, మార్కెటింగ్, జిసిసి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోలుకు ముందస్తుగా కార్యాచరణ రూపొందించుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ చేయాలన్నారు. తరుగు, కద్తా పేరుతో రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో సాగవుతున్న వరి పంట మిగతా2 లో..

# మెరుగైన విద్యను అందించాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..
- పాఠశాలలో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలి
- విద్యార్థుల ఎదుగుదలను పర్యవేక్షించాలి
- మధ్యాహ్న భోజన నాణ్యత పెంచుతూ విద్యార్థులలో సమానత్వం సాధించాలి
- ప్రతి రోజూ పిల్లలంతా కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి
- విద్యార్థుల ప్రమాణాలను క్రమక్రమంగా మెరుగుపర్చాలి
- పాఠశాల విద్య అభివృద్ధి, పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం
- కలెక్టరేట్‌లో మౌళిక వసతులపై జిల్లా అధికారులతో చర్చించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం/అక్షరం న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పాఠశాల విద్య అభివృద్ధి, పదవి విరమణ ఉద్యోగులకు సన్మానం, కలెక్టరేట్ లో మౌళిక వసతులపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం నాణ్యతను జిల్లా అధికారులు ప్రతి వారం పరిశీలించిన దానిపై ఫీడ్ బ్యాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడంతో పాటు విద్యా బోధనలో మార్పు, విద్యార్థుల ఎదుగుదల పర్యవేక్షణ కీలకమని అన్నారు. పిల్లల ఎదుగుదల సరిగ్గా ఉంటే పాఠ్యాంశాలు మిగతా2 లో..

# 8.5 కేజీల గంజాయి స్వాధీనం



ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్): ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు యువకులు నుండి రెండు లక్షల రూపాయల విలువైన 8.5 కేజీల గంజాయిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. పల్లిపాడు గ్రామ సమీపంలో ఎక్సైజ్ పోలీసులు ఆర్టీసీ బస్సులను తనిఖీ చేస్తుండగా భద్రాచలం నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ముగ్గురు యువకులు ప్రయాణిస్తూ బ్యాగులో గంజాయిని తరలిస్తున్నారు. మిగతా2 లో..

## చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098పై
# విస్తృత ప్రచారం చేయాలి



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన లిచిన్నారిలి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి మిగతా2 లో..

# మెరుగైన విద్యను అందించాలి



బాగా అర్థమవుతాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంపై జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్నారని, దానికి సంబంధించి సరైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఎదుగుదలను పరిశీలించాలని, వయస్సుకు తగిన బరువు, ఎత్తులేని విద్యార్థులను గుర్తించాలని అన్నారు. పాఠశాలలో భోజన నాణ్యతను మెరుగుపరిచేందుకు ముందుగా పాఠశాలకు సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించాలని అన్నారు. పాఠశాలలకు నాణ్యమైన రైస్ డెలివరీ అయ్యేలా ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన రైస్ అయితేనే పాఠశాల వద్ద డెలీవరి తీసుకోవాలని అన్నారు. పాఠశాల భోజనంలో కరివేపాకు వేయడం వల్ల అనీమియా దూరం చేయవచ్చని, పిల్లలు కరివేపాకు తినేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు టిఫిన్ బాక్స్ తీసుకుని రావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల మధ్య సమానత్వం తీసుకుని వచ్చేందుకు పిల్లలంతా కలిసి మధ్యాహ్నం భోజనం చేసేలా పాఠశాలలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యత పెంచుతూ విద్యార్థులలో సమానత్వం సాధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉన్న చెడ్డ పేరు తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలలో మరింత విశ్వాసం కల్పించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా అది పిల్లలకు అర్థమయ్యేలా చూడాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల లెర్నింగ్ స్థాయిపై బేస్ లెవెల్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల లెర్నింగ్ స్థాయి అధ్యయనంపై ఎటువంటి తప్పులు జరగవద్దని, తక్కువ ఉంటే తక్కువగానే నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. ఒకేసారి విద్యార్థుల లెర్నింగ్ స్థాయి పెరగదని, క్రమక్రమంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ విద్య ప్రమాణాలు ఉన్న విద్యార్థుల ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా ఉంటూ వారిని వివిధ అంశాలలో ప్రోత్సహిస్తూ మంచి గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు డి.ఎం. ఎఫ్.టి. నుంచి టాయిలెట్స్ నిర్వహణకు పాఠశాల శుభ్రం చేసేందుకు ఒకరిని నియమించేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామని, వీరి నియామకం జరిగింది లేనిది, వీరి పని తీరును జిల్లా అధికారులు గమనించాలని అన్నారు. టాయిలెట్ల స్థితిగతుల వివరాలు అందజేయాలని అన్నారు. పిల్లందరికి చేతులు కడుక్కునే అలవాటు అలవర్చాలని అన్నారు. భోజనం చేసిన తరువాత వ్యర్థాలు క్రమ పద్ధతిలో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎరువు తయారీకి చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లా అధికారి ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి ప్రణాళిక రూపొందించాలని అన్నారు.

**రిటైర్ అయ్యే ఉద్యోగులను గౌరవించాలి..**

మూడు దశాబ్దాలు పైగా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగులను గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు (ఏ స్థాయి వారైనా) జిల్లా కలెక్టరేట్ లో రిటైర్మెంట్ రోజున సన్మానం చేయాలని, అక్టోబర్ నెల నుంచి ఈ కార్యక్రమం అమలు కావాలని, దీనికి అనుగుణంగా రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల వివరాలు ముందస్తుగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి జిల్లా అధికారులు అందజేయాలని, అలాగే రిటైర్మెంట్ రోజున అన్ని బెనిఫిట్స్ వచ్చే విధంగా ఉత్తర్వుల ప్రతులను అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తున్నామని, వారాంతం వరకు కలెక్టరేట్ వద్ద బస్ స్టాప్ సిద్ధం అవుతుందని, క్యాంటీన్ ఏర్పాటు చేశామని, పాలు ఇచ్చే తల్లులకు, పీరియడ్స్ లో ఉన్న మహిళల కోసం కలెక్టరేట్ లో ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో అవసరమైన పరికరాల ఏర్పాటుకు సలహాలు, సూచనలు ఉంటే అందజేయాలని అన్నారు. కలెక్టరేట్ లో ఉన్న క్రచ్ (పిల్లల సంరక్షణ కేంద్రం) లో చిన్న పిల్లలకు మధ్యాహ్నం భోజన్ అందించాలని, ప్లాస్టిక్ వాడకం నివారణకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిస్టీల్ బ్యాంకులి ఏర్పాటు చేయాలని అన్నారు.

**రిటైర్ అయిన ఉద్యోగిని సన్మానించిన కలెక్టర్..**

సోమవారం పదవీ విరమణ పొందిన పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098పై విస్తృత ప్రచారం చేయాలి



మాట్లాడుతూ, పిల్లల అక్రమరవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, ఆన్ లైన్ వేధింపులు, మాదకద్రవ్యాలు మొదలగు అంశాల నివారణ, పిల్లలలో వచ్చే శరీర మార్పులు, గుడ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన సంబంధిత అంశాలను వివరిస్తూ లిచిన్నారిలి గోడ ప్రతులను రూపొందించి అందరిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ కట్టుదిట్టంగా పనిచేస్తుందని, పిల్లల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, ఆన్ లైన్ వేధింపులు , మాదకద్రవ్యాలు మొదలగు అంశాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్డీవో రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, అధికారులు, పాల్గొన్నారు.

# భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**- అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన గ్రామ ప్రజలు**



**రాజన్న సిరిసిల్ల/గంభిరావుపేట/సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన భూమిని ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసిన వారిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అట్టి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కి మల్లారెడ్డిపేట గ్రామ వాసులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమి సుమారు ఎకరం పైగా భూమి కలదు అని,ఇట్టి భూమిలో మా తాతలు ముత్తాతల కాలం నుండి పండుగలు, పర్వదినాలకు ఉత్సవాలు,అలాగే గ్రామం లో నిర్వహించే సంతలు నిర్వహించడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వ కాలంలో ఇట్టి భూమిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దాన్యం కేంద్రం ఏర్పాటు చేశామని,ఇట్టి భూమి పూర్తిగా గ్రామానికి చెందినటువంటిది అని అన్నారు.భూమిపై ఎవరికి ఏవిధమైన హక్కులేదని మా పూర్వీకుల ద్వారా కూడా తెలిసినదని అన్నారు.ఇ భూమి గ్రామ నడిబొడ్డున ఉండడం వలన దీనిని కబ్జాచేయాలనే దురుద్దేశ్యంతో ఓ ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి అందులో ప్లాటింగ్ చేసినారు అని,ఈ విషయంలో గ్రామస్థాయి అధికారులు కొందరు,ప్రజాప్రతినిధులు కొందరు తమ వాటాలు తీసుకొని కిమ్మనకుండా ఉన్నారని ఆరోపించారు. భూమి కబ్జాకు గురి కావడం వల్ల,గ్రామ ఆస్తి అయిన విలువైన భూమి అన్యాక్రాంతం అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఇట్టి భూమి కబ్జా చేసిన వారిపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి

**- జిల్లా కలెక్టర్ కు వినతి**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :** పట్టణంలో జగదీష్ కాలనీలో జనావాసలమధ్య నిర్మిస్తున్న సెల్ టవర్ ను నిలుపుదల చేయాలని కోరుతూ జగదీష్ కాలనీ ప్రజలు జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ నందు వినతి అందించడం జరిగింది. వెంటనే తగు విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అంబుజీ రత్నం, నాగమణి, బోడా మని, సీదరగడ్డ హరీష్, మంగ, వినయ్, గడ్డం శివ, తదితరులు పాల్గొన్నారు.

## 8.5 కేజీల గంజాయి స్వాధీనం



పోలీస్ తనిఖీలు తెలుసుకున్న యువకులు బస్సు దిగి పల్లిపాడు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగులను చెక్ చేయగా 8 కేజీల 500 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వెంటనే సీఐ మమత ఎస్సై సాయిరాం గంజాయి తరలిస్తున్న యువకులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుపడ్డ ముగ్గురు యువకులు నెల్లూరుకు చెందిన బీటెక్ చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేశామని సీఐ మమత ఎస్సై సాయిరాం తెలిపారు గంజాయిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## మార్కండేయనగర్ సమస్యలు పరిష్కరించాలి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ ఆధ్వర్యంలో మార్కండేయ నగర్ బస్తీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ను కోరారు. ఈ సందర్భంగా ఎన్.ధనుంజయ మాట్లాడుతూ.. స్థానికంగా డ్రైనేజీ, వాటర్ సమస్య, మ్యానువల్స్, స్ట్రీట్ లైట్స్, సిసి రోడ్ల సమస్యల పరిష్కారం నోచుకోవడం లేదన్నారు. అందుకే ప్రజావాణిలో సమస్యను సర్కిల్ కమిషనర్ రవి కుమార్ ను కలిసి వివరించామన్నారు. ఈ మేరకు వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సెక్రెటరీ మాడిశెట్టి శ్రీనివాస్, పాండు, నరసింహా, రత్నమ్మ, లలిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి







**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరంన్యూస్):** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వోఓ ఎం. రాజేశ్వరి లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశిస్తూ, సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు. తిరుమలాయపాలెం మండలం మేడిదపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన ముదిరెడ్డి నర్సిరెడ్డి ఎస్సారెస్పీ ఓల్డ్ కెనాల్ డిబిఎం 60.25 ఆర్ క్రింద 32 కుంటల భూమి కోల్పోయానని దానికి నష్టపరిహారం అందలేదని, ఆ భూమి రైతు బంధు డబ్బులు కూడా రాలేదని, నష్టపరిహారం, రైతుబంధు డబ్బులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ విభాగానికి రాస్తూ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. నాగరాజు మార్చి 4న పంచాయతీ కార్యదర్శిగా పోస్ట్ ఇస్తామని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్ ధ్రువీకరణ చేశారని, ఇప్పటి వరకు పోస్టింగ్ ఇవ్వలేదని, ప్రస్తుతం కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, వి.ఎం. బంజర మండలాల్లో ఖాళీగా ఉన్న పోస్టుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ పరిశీలించి, ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల రెవెన్యూ సాతానిగూడెం గ్రామానికి చెందిన డి. మంగతాయమ్మ సర్వే నెంబర్ 520లో తన 9 గుంటల భూమిని వై. వెంకట నారాయణ ఆక్రమించారని, రెవెన్యూ రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీకి చెందిన కోట సుమ తాను బిఎస్సీ, పిజిడిసిఏ, ఇంగ్లీష్, తెలుగు లోయర్, హయ్యర్ టైపింగ్ విద్యార్హత కలిగి ఉన్నానని, తనకు చెవిటి, మూగ బ్యాక్ లాగ్ పోస్టులలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ధ్వజస్తంభానికి భారీ విరాళాలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :** పట్టణంలోని గోదావరి తీరాన వెలిసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభా స్థాపనకు చేయూతగా దాతలు నిలిచారు. విషయానికి వస్తే ఆలయం ముందు ధ్వజస్తంభం ఎందుకు స్థాపిస్తారో ఆలయ పూజారి వివరంగా తెలియజేశారు. ధ్వజస్తంభం చుట్టూ ప్రదర్శనం చేసిన తర్వాత దైవ దర్శనం చేసుకోవటం ఆచారం అని. ధ్వజస్తంభం దగ్గర కొట్టే గంటను బలి అంటారు. ఒకప్పుడు అడవిలో దారి తప్పిన బాటసారులకు ఎత్తున కనిపించే ధ్వజస్తంభ దీపాలే దారి చూపించేవి. వీటి ఆధారంగా ఏ గుడినో, ఏ పల్లెనో, చేరుకొని ప్రజలు అక్కడ తలదాచుకునేవారు. ఇప్పుడు అవసరం లేకపోయినా కార్తీక మాసంలో ప్రజలు ధ్వజస్తంభం మీద ఆకాశదీపం వెలిగించి మహాదాత మయూర ధ్వజనీ గౌరవిస్తున్నారు. ఆలయం అనే దేహానికి గర్భాలయాన్ని ముఖంగాను, ధ్వజస్తంభాన్ని హృదయం గాను పోలుస్తారు అంట. ఆలయ ప్రేకారాలు చేతులు వంటివి. నిత్య హారతులు జరిగే దేవాలయాలలో షో డా శో పాచార పూజా విధానం జరగాలంటే ధ్వజస్తంభం తప్పనిసరి. ఆలయానికి మూలవిరాట్ ఎంత ముఖ్యమో ధ్వజస్తంభం కూడా అంత ముఖ్యమని సుబ్రహ్మణ్య ఆలయ పూజారి వివరంగా వివరించారు. ఆలయం నిర్మాణం కోసంఅభివృద్ధి కోసం పూజారి ఎంతగానో పాటుపడుతున్నారు. ధ్వజస్తంభాల స్థాపనకు కూడా ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారు. ధజస్తంభ స్థాపనకు భక్తులు భారీ విరాళాలు అందజేశారు. కనకమెడల రామ కోటేశ్వరరావు 2,00,116

సాగర్ 50,116 వీరి ఇరువురు విరాళాలిచ్చి స్థాపనలో ఇతరులు కూడా విరాళాలు ఇచ్చి భాగస్తులయ్యారు. తదితర భక్తులు వారికి తోచినంత విరాళాలు ఇచ్చి వారు కూడా స్థాపనలో పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ప్రాజెక్ట్ ప్లానింగ్ జిఎంకు సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ప్రాజెక్ట్ ప్లానింగ్ ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ, సోమవారం రోజున పదవి విరమణ పొందిన శ్రీ జక్కం.రమేష్ కు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులు కలిసి వారిని పూల బొకే మరి యు శాలువాతో ఘనంగా సన్మానించారు, వారు గతంలో సీ.ఎం.ఓ.ఏ.ఐ, ప్రెసిడెంట్ గా చేయడం జరిగింది, మణుగూరు మరియు కొత్తగూడెం ఏరియాలలో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా నందు జి.ఎంగా ఉన్న సందర్భంలో ఏరియాలోని సత్తుపల్లి ఓ.సి.పి,కిష్టారం ఓ.సి.పి మరియు డిపార్ట్మెంట్లలో ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రమోషన్ కు సంబంధించిన విషయం లోనూ మాకు సహాయ సహకారాలు అందించడం జరిగింది, పదవి విరమణ పొందుతున్న%శీ%దున శ్రీ జక్కం రమేష్ కు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాల తో వారు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఐఎన్టియుసి నాయకులు చెన్నకేశవరావు, ఎస్కే గౌస్, బుటిక.రాజేశ్వర్రా, గోపి కుమార్ స్వామి, ఎండి సత్తార్, సైమన్ ,బాలు, పాష,కె.నటరాజ్,జి.బాలాజీ, పోశం శ్రీనివాస్ , రాజశేఖర్.,గోల్కొండ నవీన్, , పోశం శ్రీనివాస్, భరత్, రంగినేని వెంకటేశ్వర్, జయరాజ్,ఖజా పాషా,కిరణ్ కుమార్, రాజేశ్వరరావు, గౌస్, సాంబమూర్తి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, డి శ్రీనివాస్,డేవిడ్, మహేష్ మహేష్నాయకులు, కార్యకర్తలు,మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్‌గా ఏఎస్సై తిరుపతిరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** వర్టికల్స్ వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రతిభ కనపరిచిన అధికారులకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజిపి గౌరవ శ్రీ జితేందర్ ఐపిఎస్ గారు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.జిల్లా నుండి జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.తిరుపతిరావు గారు "బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్" గా డీజీపీ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు ఈరోజు ఏఎస్ఐ తిరుపతిరావు గారిని ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన విధులను బాధ్యతతో,నిబద్ధతతో నిర్వర్తిస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై రాణాప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ కార్మికసేవకు మరింత వెసులుబాటు

**- శేషజీవితాన్ని కార్మికక్షేత్రంలో గడపాలి**
**- రమణమూర్తి, ప్రసాద్ పదవీవిరమణ సభలో ఎమ్మెల్యే కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** కార్మిక సంఘంలో పనిచేస్తున్న నాయకులు, ప్రతినిధులు తమ పదవి విరమణ చేయడంవల్ల కార్మికులకు మరింత సేవలు అందించేందుకు వెసులుబాటు లభిస్తుందని, దాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని మరింత సేవలు అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అన్నారు. యూనియన్ కార్పొరేట్ బ్రాంచి కార్యదర్శి ఎస్ వి రమణమూర్తి పదవివిరమణ సందర్భంగా సివిల్ విభాగంలో, యూనియన్ ప్రతినిధి, సిపిఐ చుంచుపల్లి మండల నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ పదవీవిరమణ సందర్భంగా కమ్మసత్రంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఉద్యోగం విరమణ చెందినప్పటికీ కార్మికక్షేత్రంలో ఉంటూ తమ సేవలను కొనసాగించాలని సూచించారు. పదవీవిరమణ అనంతరం వచ్చే డబ్బులను కార్మికులు జాగ్రత్త చేసుకోవాలని, అధికవడ్డీలకు ఆశపడి ప్రైవేటీ సంస్థలు, వ్యక్తులకు అప్పగించి నష్టపోవద్దని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేషజీవితాన్ని శుఖమయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, జి వీరాస్వామి, రాంచందర్, రవీందర్, నాగయ్య, అనంతలక్ష్మి, సుధీర్, రాము, కిష్టాఫర్, వాసిరెడ్డి మురళి, సింగరేణి అధికారులు సూర్యనారాయణ, శ్రీనివాసరావు, రామకృష్ణ, రాజశేఖర్, సూర్యనారాయణ, కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు త్యాగరాజన్, నాగ సీతారాములు, మద్దెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**- ఎస్‌సికెఎస్ ఆద్వర్యంలో హైదరాబాద్ లో కాంట్రాక్టు కార్మికులు ఆందోళన.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 30 సెప్టెంబర్ /అక్షరం న్యూస్:** సింగరేణిలో ఉన్న 25వేల మంది కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇ ఎస్ ఐ తక్షణం అమలు చేయాలి, పెండింగ్ సమస్యల పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి సి%ڈ% ఎండి గారికి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ఎస్ సి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఈరోజు హైదరాబాదులోని స్టేట్ లేబర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు కనీస వేతన జీ.ఒ లను తక్షణమే విడుదల చేయాలని , 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని , సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్టేట్ లేబర్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం హైదరాబాదులోని సింగరేణి భవన్ కు వెళ్లి సింగరేణి చైర్మన్ %ڈ% మేనేజింగ్ డైరెక్టర్ గారికి వినతి పత్రాలను సి %ڈ% ఎండి గారు లేక పోవడంతో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ భాస్కర్ గారికి అందించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ 5000 ఎటువంటి శత్రువులు లేకుండా ఓబి, నర్సరీలో కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయాలని , సింగరేణి యాజమాన్యం ఇ ఎస్ ఐ కి చెల్లించాల్సింది 6 నెలల అడ్వాన్సును వెంటనే చెల్లించి ఇఎస్ఐ సదుపాయం వెంటనే ప్రారంభించాలని , 2022 లో జరిగిన ఒప్పందంలో పెండింగ్ ఉన్న అంశాలను అమలు చేయాలని, కన్వేయన్స్ డ్రైవర్లకు యాజమాన్యం చెల్లిస్తున్న వేతనాలను నేరుగా అందించాలని , నర్సరి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని , తదితర సమస్యలపై వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వినతి పత్రాల పై స్పందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ భాస్కర్ గారు సమస్యలను సీ %ڈ% ఎం. డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ..ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ( %బాజఖూ%) రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేందర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు, రవివర్మ రాజేష్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలి




**భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ/ సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :** హెచ్ఐవి ఎయిడ్స్ వంటి వ్యాధుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా ఈ వ్యాధులపై నిరక్షరాస్యులైన సామాన్య ప్రజలకి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా విద్యార్థులపైనే ఉందని తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ ఎం రాజేంద్రప్రసాద్ కోరారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవి పై అవగాహన లేకపోవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ కి నివారణ ఒక్కటే మార్గమని ప్రధానంగా యువతీ యువకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం ఉమెన్ ఎంపవర్మెంట్ సూపర్వైజర్ స్రవంతి మాట్లాడుతూ మహిళలు యువతులు వ్యక్తిగత పరిశు భ్రత పాటిస్తూ పౌష్టికార ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. హెచ్ఐవి సోకిన వారు వైద్యుల సలహాలతో కచ్చితంగా కావలసిన వైద్య సదుపాయాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి పద్మ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మాధవి ఎన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## బీజేఎంసీలో స్వచ్ఛతా హి సేవ

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్ :** స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని ప్రత్యేక చొరవతో నిర్వహించడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా అనే థీమ్ తో ఖాళీమందిర్ దగ్గరలోని జేఎన్ ఫంక్షన్ హాల్ లో పారిశుద్ధ్య సిబ్బందితో సహపంక్తి భోజన కార్యక్రమంలో మేయర్ మద్దెల లతాప్రేమ్ గౌడ్, కమీషనర్ బి శరత్ చంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో విజయవంతం చేశామన్నారు. అంతేకాకుండా శానిటేషన్ సిబ్బంది నిరంతరం ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ పనిచేస్తారని అన్నారు. వారిందరినీ అందరం గౌరవించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, ఆర్ ఐ శివ, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆపరేటర్లు, పర్యావరణ ఇంజనీర్ శ్రవణ్, శానిటరీ జవాన్లు సురేష్, రామాంజులు, మల్లేష్, వెంకటేష్, కృష్ణ,సుభాష్, శ్రీనివాస్, శ్రీధర్, నవీన్, రాము పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఏఎస్సైలను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సైలు శ్యామ్ సుందర్ రావు మరియు శ్రీనివాసరావు గార్లను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న శ్యామ్ సుందర్ రావు గారు మరియు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు గారు ఈ రోజుతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ గారితో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ గారు వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు తదితరులు పాల్గొన్నారు.